నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 3 సంచిక: 195 శనివారం, 09 నవంబర్, 2024 పేజీలు - 8 వెల : 3/-




## వరంగల్ వాసులకు గుడ్‌న్యూస్



- మామునూరు ఎయిర్‌పోర్టుకు కీలక ముందడుగు
- ఆ భూములకు భారీ డిమాండ్..!
- వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం
- మామునూరు ఎయిర్ పోర్టుకు సంబంధించిన భూసేకరణ విషయంలో కీలక ముందడుగు పడింది.

## దేశంలో 25 శాతం మందికి వెరికోస్ వెయిన్స్ సమస్యలు



- ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి అత్యాధునిక చికిత్సా విధానాలు
- జాతీయ, అంతర్జాతీయ వైద్య నిపుణుల వెల్లడి
- దేశవ్యాప్తంగా ఉన్న 100 మంది వరకు వైద్య నిపుణులు ప్రత్యక్షంగా.. బ్రెజిల్ నుంచి కొందరు వర్చువల్‌గా ఈ సమావేశానికి హాజరయ్యారు.

## యాదాద్రి భక్తులకు సీఎం రేవంత్ శుభవార్త

- తరహాలో, గుట్టపై ఆ మొక్కులు తీర్చుకునే సువర్ణావకాశం..!
- పుట్టిన రోజు సందర్భంగా.. సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు (నవంబర్ 08న) యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు.



## ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన మై హోమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వర్ రావు

- స్నేహపూర్వకంగా సమావేశమైన ఈ సందర్భంగా.. జూపల్లితో మోదీ ఆత్మీయంగా ముచ్చటించారు.



చిన్న స్థాయి నుంచి మొదలై.. నిర్మాణ రంగంలో అగ్రగామిగా ఎదిగిన మై హోమ్ గ్రూప్ అధినేత డాక్టర్ జూపల్లి రామేశ్వర్ రావు, ఆయన కుమారుడు, సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ జూపల్లి రాము‌రావు గురువారం (నవంబర్ 7న) రోజున ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని స్నేహ పూర్వకంగా, మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రధాని మోదీకి శాలువా కప్పి సత్కరించారు. కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని బహుమతిగా అందించారు. ఈ క్రమంలో.. జూపల్లి రామేశ్వర్ రావు, రామురావుతో ప్రధాని మోదీ ఆప్యాయంగా మాట్లాడారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన లోతైన ఆధ్యాత్మిక విలువలు, దేశానికి సేవ చేయాలనే బలమైన నిబద్ధత వల్ల ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆయన నాయకత్వ శైలి, ప్రజా సేవ పట్ల తనకున్న అంకితభావం అందరికీ తెలిసిందే. భారతదేశంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు మోదీ చేస్తున్న కృషి ఎనలేనిది.

# సీఎం రేవంత్ రెడ్డికి మోదీ బర్త్‌డే విషెస్

- కేక్ కట్ చేపిస్తానంటూ కేటీఆర్ ఇంట్రెస్టింగ్ ట్వీట్
- గ్రామస్థాయి కార్యకర్తల నుంచి మొదలుపెడితే.. పీఎం నరేంద్ర మోదీ వరకు రేవంత్ రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్తున్నారు





## సీఎం రేవంత్ రెడ్డి అలనాటి ఫొటోలు

నూనూగు మీసాల యువనేతగా ఉన్నప్పుడు..!



# సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన బర్త్‌డే గిఫ్ట్

- మోదీ మెచ్చుకున్న నేతన్న చేతిలో అద్భుత కళాఖండం..!
- సిరిసిల్ల నేత కళాకారుడు అరుదైన కానుకను సిద్ధం చేశాడు.
- ఇప్పటికే ప్రధాని మోదీ ప్రసంశలు అందుకున్న వెల్ది హరిప్రసాద్ ఇప్పుడు రేవంత్ రెడ్డి బర్త్ డే సందర్భంగా అద్భుత కళాఖండాన్ని ఆవిష్కరించారు.



నేడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా.. ప్రముఖుల నుంచి పుట్టిన రోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు, ఆయన అభిమానాలు సంబురాలు చేసుకుంటున్నారు. రకరకాల కార్యక్రమాలు చేపడుతూ.. రేవంత్ రెడ్డిపై అభిమానం చాటుకుంటున్నారు. ఈ క్రమంలోనే.. సిరిసిల్లకు చెందిన ఓ నేతన్న రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అరుదైన కానుకను సిద్ధం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేత ప్రశంసలు అందుకున్న సిరిసిల్ల చేనేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ మరో అద్భుత కళాఖండాన్ని తయారు చేశారు.

## హైదరాబాద్ టు శ్రీశైలం హైవే విస్తరణ ప్రాజెక్ట్

- 30 అడుగుల ఎత్తులో ఎలివేటెడ్ కారిడార్ ప్లాన్
- రాత్రిళ్లు హైవే మీదుగా దూసుకెళ్లేలా ప్లానింగ్
- అటవీ ప్రాంతంలో జంతువులకు ఇబ్బంది లేకుండా దీనిని నిర్మించనున్నారు.



# మళ్లీ మళ్లీ వాడిన నూనెతో వంటకాల వల్ల పెను ప్రమాదం

- హైదరాబాద్‌లో ఏడాదిన్నర నుంచి మొదలైన సేకరణ లీటర్‌కు రూ.40 నుంచి 45 వరకు చెల్లిస్తోన్న ఏజెన్సీలు
- కీలకమైన జీర్ణ వ్యవస్థ, కాలేయం, మెదడ మధ్య సమతౌల్యత ఈ ఆయిల్ దెబ్బతీస్తుందని, మొత్తంగా శారీరక విధులపైనా దీని ప్రభావం ఉంటుందని పరిశోధకులు కనుగొన్నారు



చికెన్, మటన్, వెజ్, మిర్చీలు, బజ్జీలు, గారెలు, పిండి వంటలు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీ వంటకానికి పెనంలో మునిగేలా నూనె ఉండాల్సిందే. ఇళ్లలో నచ్చిన బ్రాండ్ నూనెలు కొని తెచ్చుకుని వండుకుని తృప్తిగా తింటాం. మరి రెస్టారెంట్లు, హోటల్స్, తోపుడు బండ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఎటువంటి ఆయిల్ వాడుతున్నారో మనకు తెలియదు. కొన్నిచోట్ల వాడిన నూనే మళ్లీ మళ్లీ వాడుతుంటారు. నిబంధనలకు విరుద్ధంగా మళ్లీ మళ్లీ వాడిన నూనెలతో ఆహార పదార్థాలు తయారుచేస్తున్నట్టు ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీల్లో కూడా గుర్తించారు. ఇలాంటి నూనెలతో తయారైన వంటకాల తింటే గుండె సమస్యలతో పాటు కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంటుంది.

## బ్రహ్మోత్సవాల వేళ భక్తులకు భారీ శుభవార్త

- పేదల తిరుపతికి రూ.110 కోట్లు విడుదల
- బ్రహ్మోత్సవాల వేళ.. రేవంత్ సర్కార్ శుభవార్త వినిపించింది.
- అంతేకాకుండా.. ఘాటు రోడ్డు నిర్మాణం కోసం రూ.110 కోట్లు కూడా మంజూరు చేసింది.
- ఘాటు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## నాగారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణా రెండవ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తల ఆధ్వర్యం లో పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్స్, మాజీ సర్పంచ్, వర్డ్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




## ఈ రోజు తాత్కాలికంగా కరెంటు కూ అంతరాయం...



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ ఫీడర్ నిర్వహణ పని మరియు 11 %ఖఎ% శిల్పా నగర్ ఫీడర్ నుండి వెలువడే చెట్ల కత్తిరింపు కారణంగా 09.11.2024న 11:00 గంటల నుండి 16:30 గంటల వరకు కరెంటు కూ అంతరాయం కలుగుతుంది. 33/11 కేవీ చక్రిపురం సబ్ స్టేషన్ సరఫరా ప్రభావిత ప్రాంతాలు:- సత్యనారాయణ కాలనీ రోడ్ నెం 1 నుండి 12, శివ సాయి ఎన్‌క్లేవ్, లోటస్ కాలనీ, అన్నమయ్య కాలనీ, జెడి ఎన్‌క్లేవ్, ఓం సాయి నగర్, కేబుల్ కాలనీ, శిల్పా నగర్, ఓల్డ్ మోడీ, మల్లికార్జున్ నగర్, వెంకట్ రెడ్డి కాలనీ, సాయి దుర్గా నగర్, భాగ్య నగర్ మరియు శ్రీనివాస నగర్. లలో కరెంట్ తాత్కాలికంగా అంతరాయం ఏర్పడుతుంది అని సంబంధిత అధికారులు తెలిపారు.ఎ. రాజేంద్ర ప్రసాద్ అసిస్టెంట్ ఇంజనీర్ టిజిఎస్పిడిసిఎల్ నాగారం విభాగం తెలిపారు.

## ఘనంగా ఇమాంపూర్ లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఇమాంపూర్ గ్రామ అధ్యక్షుడు శీల యాదగిరి ఆధ్వర్యంలో పంచాయతీ ఆవరణంలో రేవంత్ రెడ్డి చిత్రపటం ఏర్పాటు చేసి కేక్ కట్ చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు,నిరు పేదలకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శిలా యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అరటి పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో శిలా యాదగిరి, బక్క నవీన్ గౌడ్, బక్క సుధాకర్, సుదర్శన్, వడ్ల పూలింగం, మన్నె దశరథ, మహేష్,ప్రశాంత్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సహకార ప్రసన్నాంజనేయ శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) శుక్రవారం నాడు హవెలిఘనపూర్ మండలం రాజ్ పేట్ గ్రామం లో శ్రీ సహకార ప్రసన్నాంజనేయ శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపనమహోత్సవం కన్నుల పండువగా సాగింది.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆంజనేయ స్వామి అనుగ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని , మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ సరిత సాయ గౌడ్,యామి రెడ్డి, లింగం, లక్ష్మినారాయణ, సాయిలు, కిషన్, చెన్నా గౌడ్, మాజీ ఎంపీటీసీ సిద్ద రెడ్డి, దుర్గా రావు, నాయకులు గోపాల్ రావు, బాబా గౌడ్, సాప. సాయిలు, రాంచంద్రరెడ్డి, సంతోష్ గౌడ్, అశోక్, మల్లేశం, భూమయ్య, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన డిపిఓ సాయిబాబా



చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి నవంబర్ 08 సంగారెడ్డి జిల్లా చోట కుర్ మండలంలోని సారా పల్లి కొర్పోల్, గ్రామాల్లో జిల్లా పంచాయతీ అధికారి శుక్రవారం పర్యటించారు ఈనెల ఆరవ తేదీన ప్రారంభమైన కుటుంబ కుల గనన సర్వేకు సంబంధించి స్టిక్కర్లు అతికించే కార్యక్రమం శుక్రవారం ముగిసింది ఇందులో భాగంగానే డిపిఓ సాయిబాబా ఆయా గ్రామాల్లో పర్యటించి శనివారం నుండి కుటుంబాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎనిమినేటర్ టర్లకు సూచించారు ఆయా గ్రామాల్లో పర్యటించి ఇంటికి స్టిక్కర్లు అతికిస్తున్న ఎనిమినేటర్లతో సమావేశమై పలు సూచనలు చేశారు గ్రామాల్లో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా మినహాయించకూడదు అన్నారు మూడు రోజులపాటు గ్రామాల్లో తిరుగుతూ స్టిక్కర్లు అతికిస్తూ 920 కుటుంబాలను గుర్తించినట్లుగా కొర్పోల్ పంచాయతీ కార్యదర్శి మల్లేశం డిపిఓ సాయిబాబా కు వివరించారు శనివారం నుండి కుటుంబ కుల సర్వే ప్రారంభం కానుండడంతో దూర ప్రాంతాల్లో ఉన్నవారికి గ్రామాలకు రప్పించేలా చొరవ చూపాలన్నారు పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహించొద్దని పంచాయతీ సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలరాజ్ ఇంచార్జ్ ఎంపీడీవో ఎంపీఓ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యాన్ని దళారులకు అమ్మొద్దు... తాసిల్దార్ శ్రీనివాస్



నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//వరి ధాన్యాన్ని దళారులను అమ్మి నష్టపోవద్దని కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకోవాలని నర్సాపూర్ ఎమ్మార్వో శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన నర్సాపూర్ మండల పరిధిలోని గూడెం గడ్డ, తుల్జరాంపేట ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఏ రోజుకు ఆ రోజు ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. వెంట వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేస్తూ రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించే విధంగా చూడాలని తెలిపారు.అదేవిధంగా ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. అనంతరం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి తగ సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మార్గం గౌరీశంకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫైజల్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు

## తూప్రాన్ లో ఘనంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

### -లి భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో హాజరైన కౌన్సిలర్లు, కార్యకర్తలు నాయకుల మధ్య సీఎం రేవంత్ రెడ్డి భారీ ఫ్లెక్సీ చిత్ర%శీ%తో తయారుచేసిన భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన%శీ% సందర్భంగా భారీ ఫ్లెక్సీ కటౌట్ ఏర్పాటు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను పరామర్శించి వారికీ పండ్లు, బ్రెడ్లు, పంపిణీ చేశారు,ఈ సందర్భంగా చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణలో అభివృద్ధిని ముందుకు తీసుకెళు_న్నారు రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగపడుతుందని సంతోషం వ్యక్తం త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమాలను చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భారీ సంఖ్యలో ఉద్యోగాల నియామకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్నారని, రానున్న రోజుల్లో భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు యువతకు కల్పిస్తారని వ్యవసాయానికి త్వరలోనే రైతు భరోసా నిధులు విడుదల చేయడానికి సన్నాహాలు ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసి రైతుల పక్షాన ప్రభుత్వం ఉందన్నారు. ప్రస్తుతం చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేతో రాష్ట్ర ప్రజలకు మేలు జరగనుందన్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధిని అందించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్,కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్త,రామునిగారి శ్రీశైలంగౌడ్,జీన్న భగవాన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, పోతరాజు ధనరాజ్, భానాపురం రాజు,కుమ్మరి రఘుపతి,అర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అఫ్సర్ , షరీఫ్ ,సమీర్,హాజర్, అస్నా, నర్సింలు, రాములు,దుర్గం నగేష్, వెంకట్ రెడ్డి,బొల్లు నాగులు, జింక మల్లేష్,జంగం యాదగిరి,అజయ్,గుండ్రెడ్డిపల్లి కృష్ణారెడ్డి,సత్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పా ర్టీ నాయకులు.

వాస్తవ తెలంగాణ న్యూస్ మేడ్చల్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు,నిరు పేదలకు మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి అరటి పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మున్సిపల్ కౌన్సిలర్స్ మర్రి శ్రీనివాస్ రెడ్డి,కౌడే మహేష్ కురుమ, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు కురుమ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ కార్యదర్శి లవంగు రాకేష్ వంజరి, ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సద్ది సుదర్శన్ రెడ్డి,దుబ్బ రామస్వామి ముదిరాజ్,టైలర్ రాజు గౌడ్, నర్సింగ్ రావు,ప్రకాష్ రెడ్డి,ఎర్ర విజయ్ రావు,రేగు సాయికిరణ్ కురుమ,పత్తి ఆంజనేయులు, దండు శ్రీకాంత్,రాజబొల్లారం పాషా,డాక్టర్లు,ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది,మేడ్చల్ మున్సిపాలిటీ,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, జీవ సాంకేతిక శాస్త్రం మరియు జీవశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న జీవశాస్త్ర అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సదయకుమార్ మాట్లాడుతూ జీవకణాలు నియంత్రణ కోల్పోయి అవిచ్ఛిన్నంగా విభజన చెందడాన్ని క్యాన్సర్ అంటామని, ఒకే చోట నియంత్రణ లేకుండా కణుతులు ఏర్పడితే వాటిని శాస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చని, అలాకాకుండా శరీరంలో మిగతా భాగాలలోకి వ్యాప్తి చెందుతూ ఉంటే వాటి వ్యాప్తి తీరును బట్టి వివిధ రకాలుగా పిలుస్తామని తెలిపినారు. క్యాన్సర్ అంటే భయపడాల్సిన పనిలేదని ప్రోస్టేట్ ,థైరాయిడ్, బ్రెస్ట్ క్యాన్సర్లు వచ్చినప్పుడు శాస్త్ర చికిత్స ద్వారా నయం చేయవచ్చని, క్యాన్సర్ ప్రారంభ దశలో ఉంటే రేడియేషన్ తెరపి, కెమోతెరపి, సర్జరీ మొదలగు పద్ధతుల ద్వారా నయం చేయవచ్చని తెలిపినారు. మన ఆహారపు అలవాట్లను మార్చుకొని జంక్ ఫుడ్ కు దూరంగా ఉండి, మన జీవనశైలిని మార్చుకుంటే క్యాన్సర్ వ్యాధికి దూరంగా ఉండవచ్చు అని తెలిపినారు, ప్రస్తుతం మనం వాడే ఆహార పదార్థాలలో కొన్ని క్యాన్సర్ కారకాలు ఉంటాయని వాటి విషయములో జాగ్రత్తగా ఉండాలని విపరీతమైన ఉపకాయం, మద్యపానం, శారీరిక శ్రమ లేకపోవడం వంటి వాటి వల్ల 10 శాతం క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయని 22 శాతం క్యాన్సర్ మరణాలకి పొగాకు వాడడం కారణమని తెలిపినారు. మనము పరిపూర్ణమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా అన్ని క్యాన్సర్ వంటి అన్ని రకాల వ్యాధులకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చునని తెలిపినారు. ఈ కార్యక్రమములో జీవ సాంకేతిక విభాగ అధిపతి డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ్య కుమార్ డాక్టర్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిపుట్టినరోజు వేడుకలు



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) మెదక్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 50 అడుగుల పొడవు వెడల్పుతో గల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగోలి చిత్రం ముందు రేవంత్ రెడ్డి అనే ఇంగ్లీష్ అక్షరాలు ఉన్న కేక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి తినిపించుకొని పుట్టినరోజు వేడుకలు జరిపారు..రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మున్సిపల్ కార్మికులకు నియోజకవర్గ మహిళలకు చీరల పంపిణీ చేశారు.గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ,నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి , డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



.వాస్తవ తెలంగాణ దినపత్రిక ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి పవన్ టేక్మాల్ మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకులు కే బ్రహ్మం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బిజెపి పార్టీ కి ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వ మును స్వీకరిస్తున్నారు, ఈరోజు ప్రపంచ దేశంలో భారత్ కు గౌరవం దక్కుతుందంటే మోడీ కృషి, బిజేపీ ప్రభుత్వ మే కారణం అని అన్నారు. రాబోయే 2025 సంవత్సరంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు ప్రధానమంత్రి చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి యువకులు రైతులు ఆకర్షితులై భారీగా బిజెపి సభ్యత్వ నమోదు స్వీకరిస్తున్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏళ్లుపేట రాజు, మండల ప్రధాన కార్యదర్శి, సిద్ధిరాములు మండల కోశాధికారి దుర్గ ప్రసాద్, బిజెపి కార్యకర్తలు దుర్గయ్య, పెంటయ్య, మానెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సేవలకు చిరునామా పటాన్చెరు పెద్దాసుపత్రి

- సేవల్లో దేశంలోనే ఏడవ స్థానంలో నిలవడం ప్రశంసనీయం ఎమ్మెల్యే జిఎంఆర్
- త్వరలో 1.5 కోట్ల రూపాయలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరేందిన పటాన్చెరు పట్టణంలో గల టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాణ్యమైన సేవలకు చిరునామాగా నిలుస్తోందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆసుపత్రిని ఆధునిక సౌకర్యాలతో ఆధునికరించడంతోపాటు, రోగులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రి ప్రాంగణం తో పాటు చుట్టుపక్కల శానిటేషన్ సరిగా చేయడం లేదని సంబంధిత కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంవో, వైద్యులు, సలహా సంఘం కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. ఇటీవల కేంద్ర ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నాణ్యమైన సేవల విభాగంలో జాతీయస్థాయిలో ఏడవ స్థానం లభించడం పట్ల ఆసుపత్రి వైద్యులను సిబ్బందిని అభినందించారు. త్వరలోనే అవార్డు రావడంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరిని సన్మానించబోతున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం 1500 కు పైగా ప్రసూతి ఆపరేషన్లు నిర్వహించడంతోపాటు, 2 లక్షలకు పైగా రోగులకు ఔట్ పేషెంట్ విభాగంలో సేవలు అందించడం గర్వనీయమన్నారు. అన్ని విభాగాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడంతోపాటు, అన్ని రకాల ల్యాబ్ టెస్టులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా ఆక్సిజన్ ప్లాంట్, జనరేటర్,. మురుగునీటి సమస్య, పెయింటింగ్, నీటి సంపు మోటార్లు, లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎందుకు స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. ప్రభుత్వం అందించే నిధులతోపాటు స్థానిక పరిశ్రమల సహకారంతో పైన పేర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వీటితోపాటు అతి త్వరలో మరో అంబులెన్స్ కొనుగోలుకు నిధులు కేటాయిస్తానని తెలిపారు.. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సేవల్లో లోపం ఉండకూడదని ఆదేశించారు. సౌకర్యాలు లేవంటూ రోగులను వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ అధికారి సంగారెడ్డి, ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి, ఆర్ఎంవో ప్రవీణ, కమిటీ సభ్యులు గాయత్రి పాండు, కంకర సీనయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

# దేశంలో 25 శాతం మందికి వెరికోస్ వెయిన్స్ సమస్యలు

దేశంలో దాదాపు 25 శాతం మంది ప్రజలు వెరికోస్ వెయిన్స్ సమస్యతో బాధపడుతున్నారని.. వీళ్లలో చాలా మందికి శస్త్రచికిత్సలు అవసరం లేకుండానే నయం చేయొచ్చని జాతీయ, అంతర్జాతీయ వైద్య నిపుణులు తెలిపారు. ప్రస్తుతం అనేక అత్యాధునిక చికిత్సా విధానాలు అందుబాటులోకి వచ్చాయని.. వాటిని అందిపుచ్చుకుని దేశంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా అద్భుతమైన చికిత్సలు చేయొచ్చని వివరించారు. నగరంలోని అవిస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల డిస్ట్రిక్ట్ 150 కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ స్థాయిలో ఇండియన్ వెయిన్ కాంగ్రెస్ 2024ను శుక్రవారం (నవంబర్ 08న) నిర్వహించారు. దీనికి అవిస్ ఆస్పత్రి వ్యవస్థాపకుడు, ప్రముఖ వాస్క్యులర్ ఇంటర్వెన్షనల్ నిపుణుడు డాక్టర్ రాజా వి. కొప్పాల నేతృత్వం వహించారు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి 100 మంది వరకు వైద్య నిపుణులు ఈ సమావేశానికి ప్రత్యక్షంగా హాజరయ్యారు. బ్రెజిల్ నుంచి కొందరు నిపుణులు ఆన్‌లైన్‌లో హాజరై తమ అభిప్రాయాలు, అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా వెరికోస్ వెయిన్స్ సమస్యను శస్త్రచికిత్సలు అవసరం లేకుండా లేజర్ల ద్వారా, ఇతర మార్గాల్లో నయం చేయడం ఎలాగన్న అంశంపై ఇందులో విస్తృతంగా చర్చించారు. అవిస్ ఆస్పత్రిలో గత ఎనిమిదేళ్లుగా ఇప్పటికి దాదాపు 40 వేల మందికి పైగా రోగులకు శస్త్రచికిత్స అవసరం లేకుండా నయం చేశామని, ఈ రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం చాలా ముఖ్యమని డాక్టర్ రాజా వి. కొప్పాల తెలిపారు. అంతర్జాతీయంగా పేరున్న డాక్టర్ రోడ్రిగో గోమ్స్ డీ ఒలీవియెరా, డాక్టర్ రాజేష్ వాసు, డాక్టర్ ఫెర్రనాండో ట్రెస్ సిల్వేరియా లాంటి వాస్క్యులర్, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ నిపుణులు ఈ సదస్సుకు హాజరై.. అంతర్జాతీయంగా ఈ రంగంలో వస్తున్న పలు మార్పులు, చికిత్సా విధానాలు, ఎదురవుతున్న సవాళ్ల గురించి సుదీర్ఘంగా చర్చించారు. వీరితో పాటు వాస్క్యులర్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ నిపుణులు కూడా పాల్గొన్నారు. కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్సలు అవసరం లేదని, అయితే కొన్నిసార్లు తప్పనిసరిగా శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన వాస్క్యులర్ సర్జన్లు, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టులు ఈ రెండు రోజుల సదస్సులో పాల్గొని, ఏయే రకాల సమస్యలకు ఎలాంటి చికిత్సలు ప్రభావవంతంగా ఉంటాయో తెలిపారు. సంక్లిష్టమైన కేసుల విషయంలో ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న విషయాన్ని సీనియర్ వైద్యులు వివరించారు. వెరికోస్ వెయిన్స్ విషయంలో అద్భుతమైన పరిశోధనలు జరుగుతున్నాయని, వాటి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ద్వారా విజ్ఞాన సముపార్జన చేయాలని సూచించారు. అగ్రశ్రేణి వాస్క్యులర్ నిపుణులందరూ హైదరాబాద్ వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం, అన్ని ప్రాంతాల వైద్యులకు ఈ సమస్యలు, వాటి చికిత్సా విధానాలపై అవగాహన కల్పించడం ఎంతో మంచి విషయమని అవిస్ ఆస్పత్రి వ్యవస్థాపకుడు డాక్టర్ రాజా వి. కొప్పాల తెలిపారు. ఇది కేవలం సమాచారాన్ని పంచుకోవడానికి మాత్రమే కాదని, భారతదేశంలో భవిష్యత్తు వైద్యవిధానాలనే మార్చేందుకు ఒక అద్భుత అవకాశమని ఆయన అన్నారు.

శస్త్రచికిత్సలు అవసరం లేకుండా నయం చేసే విధానాలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్న నేపథ్యంలో మన దేశంలోని వివిధ ప్రాంతాల వైద్యులు కూడా వీటి గురించి తెలుసుకుని, తమ ప్రాక్టీసులో అమలుచేసే అవకాశం ఉందని తెలిపారు. దాంతో పాటు.. లేజర్ సహా ఈ రంగంలో ఉపయుక్తంగా ఉండే పలు పరికరాలను ఉత్పత్తి చేసే మెడ్‌ట్రానిక్ తదితర పలు కంపెనీల జాతీయ స్థాయి ప్రతినిధులు కూడా హాజరై, తమ పరికరాలు ఏయే విభాగాల్లో ఎలా ఉపయోగపడతాయో వివరించారు.

# బ్రహ్మోత్సవాల వేళ భక్తులకు భారీ శుభవార్త

పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి దేవాలయ అభివృద్ధిపై రేవంత్ రెడ్డి సర్కార్ దృష్టి సారించింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తిలో కొలువైన వేంకటేశ్వరుడు.. కురుమూర్తి రాయుడిగా పూజలందుకుంటున్నారు. అయితే.. ఏడుకొండల మధ్యలో ఉన్న కాంచనగుహలో కొలువుదీరిన కురుమూర్తి ఆలయానికి చేరుకునేందుకు సరైన రోడ్డు లేకపోవటంతో.. భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో.. కురుమూర్తి ఆలయానికి ఘాట్ రోడ్డు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు.. గురువారం (నవంబర్ 07న) రూ. 110 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. కురుమూర్తి ఆలయానికి ఘాటు రోడ్డు నిర్మాణ ఆవశ్యకతపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తీసుకెళ్లారు. తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే జాతరలలో కురుమూర్తి జాతర కూడా ఒకటి. ప్రస్తుతం కురుమూర్తి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న వేళ.. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు పడుతుండటం గమనించిన ప్రభుత్వం.. ఘాట్ రోడ్డు నిర్మాణ ఆవశ్యకతను గుర్తించింది. ఈ మేరకు.. ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసింది. ఇటీవలే.. 34 లక్షల రూపాయల వ్యయంతో శాశ్వత తాగునీటి సౌకర్యాలను కల్పించడంతో పాటు ప్రస్తుతం రూ.11 0 కోట్లతో ఘాటు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటంపై.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతుండడంతో భక్తులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దీపావళి సందర్భంగా.. అక్టోబర్ 31న కురుమూర్తి బ్రహ్మోత్సవాలు మొదలుకాగా.. నెల రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు కేవలం మహబూబ్‌నగర్ జిల్లా నుంచే కాకుండా తెలంగాణ నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు రానున్నారు. సుమారు 4 లక్షల మంది భక్తులు ఈ బ్రహ్మోత్సవాలల్లో పాల్గొననున్నట్టు అంచనా వేశారు.

# వరంగల్ వాసులకు గుడ్‌న్యూస్

వరంగల్ వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల నెరవేరబోతోంది. వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన రేవంత్ సర్కార్.. మామునూరు ఎయిర్ పోర్టును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే గురువారం (నవంబర్ 07న) రోజు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖ.. జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి.. మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా.. గాడిపల్లి గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావల్సిన 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం రైతులతో మాట్లాడారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే స్థానిక ప్రజల జీవితాలు ఎలా మెరుగుపడతాయన్నది రైతులకు మంత్రి కొండా సురేఖ వివరించారు. విమానాశ్రయం ఏర్పాటుకు తమ విలువైన భూములు ఇస్తున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లిస్తామని కొండా సురేఖ హామీ ఇచ్చారు. భూమి కోల్పోతున్న 233 మంది రైతులు, ప్లాట్ల యజమానులతో చర్చించి వారి అభిప్రాయాల మేరకు వేరే చోట భూమి కేటాయిస్తామని చెప్పుకొచ్చారు. రైతులు కోరిన విధంగా మౌలిక సదుపాయలైన రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, ఇతర సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో తెలంగాణా సర్కార్ ఉందని తెలిపారు. వరంగల్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వరంగల్ విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

వరంగల్ భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మామునూరు ఎయిర్ పోర్ట్‌ను అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దుతామని చెప్పుకొచ్చారు. ప్రయాణికుల సర్వీసులతో పాటు, కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్టును అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ విమానాశ్రయానికి 150 కిలో మీటర్ల దూరంలో మరో వాణిజ్య విమానాశ్రయం ఏర్పాటు నిబంధనల మేరకు కుదరదని చెప్పినా.. సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని, జీఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు మార్గం సుగమం చేశారని మంత్రి పేర్కొన్నారు. వీలైనంత త్వరలోనే మామునూరు ఎయిర్ పోర్టు పనులును మొదలు పెడతామని కొండా సురేఖ చెప్పుకొచ్చారు.

# సీఎం రేవంత్ రెడ్డికి మోదీ బర్త్‌డే విషెస్

నేడు (నవంబర్ 08న) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా.. శుభాకాంక్షలు వెల్లువెత్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సంబురాలు జోరుగా సాగుతుండగా.. ప్రముఖుల నుంచి కూడా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ గ్రామాల్లో రేవంత్ రెడ్డి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటమే కాకుండా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ.. కార్యకర్తలు అభిమానం చాటుకుంటున్నారు. మరోవైపు.. నెట్టింట రేవంత్ రెడ్డికి ప్రముఖులు బర్త్‌డే విషెస్ చెప్తున్నారు. ఈ క్రమంలోనే.. రేవంత్ రెడ్డికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆయూరారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్టు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. మోదీ చేసిన ట్వీట్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు కూడా. ధన్యవాదాలు చెప్తూ రిప్లయి ఇచ్చారు. మరోవైపు.. నిత్యం ఒకరిపై ఒకరు విమర్శల కత్తులు దూసుకునే రేవంత్ రెడ్డికి, కేటీఆర్ కూడా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అయితే.. ఆ బర్త్‌డే విషెస్.. అందరిలా కాకుండా తనదైన శైలిలో.. కాస్త వ్యంగ్యంగా చెప్పారు కేటీఆర్. హ్యాపీ బర్త్‌డే రేవంత్ రెడ్డి అంటూ ట్వీట్ చేసిన కేటీఆర్.. దానికి కొనసాగింపుగా.. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని.. సర్కార్ ఏజెన్సీలు ఎప్పుడైనా రావచ్చంటూ రాసుకొచ్చారు. విచారణకు వచ్చిన సిబ్బందికి చాయ్, ఉస్మానియా బిస్కెట్లు కూడా ఇస్తానని తెలిపారు. ఒకవేళ వాళ్లు కోరితే బర్త్‌డే కేక్ కూడా కట్ చేపిస్తానంటూ తనదైన శైలిలో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అయితే.. ప్రస్తుతం తెలంగాణలో కేటీఆర్‌ను అరెస్టు చేస్తారన్న వార్తలు జోరుగా ప్రచారమవుతున్నాయి. ఈ క్రమంలోనే.. అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్తున్నారంటూ కొన్ని మీడియా సంస్థలు కథనాలు రాసుకొచ్చాయంటూ బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ ట్వీట్ చేయగా.. దానికి స్పందిస్తూ కేటీఆర్ ఈమేరకు స్పందించారు. ఇదిలా ఉంటే.. రేవంత్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా.. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం.. ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. సాయంతం.. మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర పేరుతో.. మూసీ పరివాహక గ్రామాల్లో పాదయాత్ర కూడా చేయనున్నారు. అనంతరం.. రైతులతో సమావేశం కానున్నారు సీఎం రేవంత్ రెడ్డి.

# యాదాద్రి భక్తులకు సీఎం రేవంత్ శుభవార్త

పుట్టిన రోజు సందర్భంగా.. సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు (నవంబర్ 08న) యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా ఆలయానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డికి.. పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న రేవంత్ రెడ్డి కుటుంబం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద మంత్రోశ్చరణలతో రేవంత్ రెడ్డు కుటుంబానికి స్వామివారి ఆశీర్వాదంతో పాటు ప్రసాదం అందించారు. అనంతరం.. ఆలయ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై, పెండింగ్ పనులపై అధికారులతో రేవంత్ రెడ్డి చర్చించారు. ఇక నుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలన్నారు. టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన బర్త్‌డే గిఫ్ట్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేత ప్రశంసలు అందుకున్న సిరిసిల్ల చేనేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ మరో అద్భుత కళాఖండాన్ని తయారు చేశారు. రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టు వస్త్రంపై తెలంగాణ ముఖచిత్రంలో చిరుమందహాసంతో ఉన్న రేవంత్ రెడ్డి ఫోటోను నేశాడు వెల్ది హరిప్రసాద్. సుమారు 5 రోజుల పాటు శ్రమించి ఈ అరుదైన కానుకను సిద్ధం చేసినట్టు వెల్ది హరిప్రసాద్ తెలిపారు. ఈ పట్టువస్త్రం పొడవు 32 ఇంచులు, వెడల్పు 47 ఇంచులు. కాగా.. కానుకను తయారు చేసేందుకు రూ.20 వేల వరకు ఖర్చు వచ్చిందని హరిప్రసాద్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఈ కానుకను సిద్ధం చేశానని.. అవకాశం కల్పిస్తే ఈ పట్టు వస్త్రాన్ని స్వయంగా వెళ్లి బహుకరిస్తానని హరిప్రసాద్ ఆకాంక్షిస్తున్నాడు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అరుదైన కానుకగా అందించాలని పట్టువస్త్రంపై ఆయన చిత్రం వచ్చేలా తయారు చేశా. సుమారు 5 రోజుల పాటు శ్రమించి ఈ పట్టువస్త్రాన్ని తయారు చేశా. సీఎం రేవంత్ రెడ్డిని కలిసే అవకాశం కల్పిస్తే.. ఈ అరుదైన కానుకను స్వయంగా అందజేస్తా." అంటూ నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ చెప్పుకొచ్చారు. కాగా.. వెల్ది హరిప్రసాద్ చేనేత రంగంలో ఎన్నో అద్భుతాలను ఆవిష్కరించారు. గతంలో ఎన్నో కళాఖండాలను తయారు చేసి.. ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. జీ-20 సదస్సు లోగోను పట్టు వస్త్రంపై రూపొందించిన హరిప్రసాద్.. ప్రధాని మోదీ చేత ప్రశంసలు పొందారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ స్వయంగా.. హరిప్రసాద్ పేరును ప్రస్తావించడంతో ఆయన పేరు దేశమంతా వినిపించింది. 2022లోనూ.. అప్పటి సీఎం కేసీఆర్‌తో పాటు కేటీఆర్ ఫొటోలతో పాటు పలు పథకాల వివరాలను తెలుపుతూ పట్టు వస్త్రాన్ని నేసి అబ్బుర పరిచాడు హరిప్రసాద్. 2021లోనూ అగ్గిపెట్టలో పట్టే పట్టు చీర.. దబ్బనంలో ఇమిడే పట్టు చీరలు రూపొందించి హరిప్రసాద్ అందరి దృష్టిని ఆకర్షించారు.

## మళ్లీ మళ్లీ వాడిన నూనెతో వంటకాల వల్ల పెను ప్రమాదం

వీటన్నింటికీ చెక్పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వ విభాగం ఎఫ్ఎస్ఎస్ఏఐ, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలోని ఫుడ్‌సేఫ్టీ అధికారులు రంగంలోకి దిగారు. ముందుగా పెద్ద రెస్టారెంట్లలో వినియోగించిన నూనెను ఏజెన్సీల ద్వారా సేకరించి బయో డీజిల్ తయారీ కోసం ఇతర రాష్ట్రాలకుత తరలిస్తున్నారు. దీంతో వాడిన నూనెను మళ్లీ వాడకుండా చెక్ పెట్టడంతో పాటు బయోడీజిల్ ఉత్పత్తి వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని అధికారులు అంటున్నారు. హైదరాబాద్ నగరంలో చిన్న హోటల్స్ నుంచి మొదలు ఫైవ్ స్టార్హోటళ్ల వరకు దాదాపు 60 వేలకుపైనే ఉంటాయి. వీటిల్లో 2 వేలకుపైనే పెద్ద రెస్టారెంట్లు ఉండగా.. రోజూ వంద లీటర్లకుపైనే వంట నూనె వినియోగిస్తుంటారు. వంద లీటర్ల నూనెను వంటకాలకు వినియోగిస్తే సుమారు 25 లీటర్లు మిగులు తుందనేది ఒక అంచనా. కానీ, కొన్ని రెస్టారెంట్ల వాడిన ఆయిల్ను స్ట్రీట్ ఫుడ్ వెండర్లు, బజ్జీలు, ఫాస్టుఫుడ్ సెంటర్లకు, ప్రైవేట్ ఏజెన్సీలకు అమ్ముతుంటారు. కొందరు డ్రెయిన్లలో పారబోస్తుంటారు. దీనివల్ల అన్ని విధాలుగా నష్టమే. పదేపదే వాడిన ఆయిల్‌తో చేసి వంటకాలను తింటే రోగాలు రావడం, డ్రెయిన్లలో పారబోయడం వల్ల మురుగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుంది. వాడిన నూనెతో ఏర్పడుతున్న సమస్యలకు చెక్పెట్టడానికి ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రోజూ 50 లీటర్లకు మించి వంట నూనెను ఉపయోగిస్తున్న రెస్టారెంట్లు తప్పనిసరిగా రుకో (రీ యూజ్డ్ కుకింగ్ ఆయిల్)లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే నిబంధన విధించింది. తర్వాత అవి వాడిన నూనెను తప్పనిసరిగా రుకో గుర్తింపు పొందిన ఏజెన్సీలకు విక్రయించాల్సి ఉంటుంది. గ్రేటర్ పరిధిలో రుకో ద్వారా గుర్తింపు పొందిన ఏజెన్సీలతో ఆయిల్ సేకరిస్తున్నారు. ఏడాదిన్నర నుంచి 300పైగా రెస్టారెంట్లలో 210 టన్నులకు పైగా వాడిన నూనెను సేకరించి ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లోని బయో డీజిల్ తయారీ కేంద్రాలకు తరలిస్తున్నారు. రెస్టారెంట్ల నుంచి సేకరించే సమయంలో లీటర్‌కు ఏజెన్సీలు రూ. 40- రూ.45 చెల్లిస్తున్నాయి. వినియోగించిన నూనెకు డబ్బులు రావడంతో పాటు, బయో డీజిల్ వల్ల పర్యావరణానికి మేలు జరిగే అవకాశం ఉంటుంది. అలాగే, స్ట్రీట్ ఫుడ్ వెండర్లకు నూనె అమ్మకం తగ్గడం వల్ల...ఆహార కల్తీకి కొద్దిమేర తగ్గినట్టు అవుతుందని ఫుడ్ సేఫ్టీ అధికారులు పేర్కొన్నారు. ఎల్బీనగర్, పటాన్‌చెరు ఫుడ్ సేఫ్టీ అధికారులు లక్ష్మీకాంత్, భానుతేజ గౌడ మాట్లాడుతూ.. 'ఎఫ్ఎస్ఎస్ఏఐ రూల్స్ ప్రకారం 50 లీటర్ల వంట నూనె వాడే ప్రతీ రెస్టారెంట్ ప్రభుత్వం నుంచి రిజిస్టర్ అయిన ఏజెన్సీలకు అమ్మాలి. వాటిని బయోడీజిల్ తయారీకి వినియోగిస్తారు.. సిటీలో కొన్ని రెస్టారెంట్లు మాత్రమే మేం చెప్పిన పద్ధతి అనుసరిస్తున్నాయి. దీనిపై చాలా రెస్టారెంట్ల నిర్వాహకులకు అవగాహన లేదు. వారిలో చైతన్యం తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం' అని చెప్పారు.

## ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన మై హోమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వర్ రావు

తనలో ఉన్న ఆ భావనకు నిదర్శనంగానే.. 2022లో హైదరాబాద్‌లో 'స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ'ని ఆయన ప్రారంభించారు. శ్రీ రామానుజాచార్య గౌరవార్థం చిన జీయర్ స్వామి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్న సంగతి తెలిసిందే. మోదీ విలువలు, ఆయన ఆలోచనలు భారతదేశపు భవిష్యత్తు మహత్తరపూర్వకంగా తీర్చిదిద్దుతాయి. ఇది వ్యక్తిగత వినయం, ఇతరులను ఉద్ధరించాలనే కోరిక, కరుణ, సేవా సూత్రాల ద్వారా మార్గనిర్దేశం చేస్తాయి. ఇటీవల న్యూయార్క్‌లో జరిగిన ఒక చారిత్రాత్మక శిఖరాగ్ర సమావేశంలో ప్రసంగిస్తూ.. "మానవ కేంద్రీకృత విధానానికి" అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మోదీ అన్న విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో.. నిర్మాణ రంగంలో బాహుబలి కంపెనీగా పేరొందిన.. మై హోమ్ గ్రూప్ మరో ప్రతిష్ఠాత్మక రెసిడెన్షియల్ ప్రాజెక్టును ఆగస్టులో ప్రారంభించిన విషయం తెలిసిందే. "మై హోమ్ అక్రిదా" పేరుతో నగరంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ గచ్చిబౌలికి, హైటెక్ సిటీకి దగ్గరలో గోపన్ పల్లి నుంచి తెల్లాపూర్ రోడ్డు మార్గంలోని ప్రైమ్ ఏరియాలో ఈ రెసిడెన్షియల్ టవర్స్ నిర్మిస్తున్నారు. మై హోమ్ అక్రిదా కింద 12 హైరైజ్ (జీం39 ఫ్లోర్స్‌తో) టవర్లలో 3780 ఫ్లాట్‌లు నిర్మించనున్నారు. ఇందులో భాగంగా.. ఫేజ్-1లో 6 టవర్లలో బుకింగ్స్ ఇప్పటికే ప్రారంభం కాగా.. విశేష స్పందన లభిస్తోంది.

## హైదరాబాద్ టు శ్రీశైలం హైవే విస్తరణ ప్రాజెక్ట్

హైదరాబాద్ టు శ్రీశైలం బిజీ హైవే.. ప్రతి రోజూ వాహనాలతో రద్దీగా ఉండటంతో రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్-శ్రీశైలం హైవేలో మన్ననూరు నుంచి పాతాళగంగ వరకు రోడ్డు విస్తరణ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ విస్తరణ కోసం 147.31 హెక్టార్ల భూసేకరణ అవసరమని అంచనాలు సిద్ధం చేశారు అధికారులు. ఈ హైవే విస్తరణ ప్రాజెక్ట్ నల్లమల అటవీప్రాంతం, అమ్రాబాద్ టైగర్‌రిజర్వు మీదుగా వెళుతోంది. ఈ క్రమంలో అనుమతుల కోసం రాష్ట్ర అటవీశాఖతో కేంద్ర ఉపరితల రవాణాశాఖ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సమావేశం అయ్యారు. ఈ ప్రాజెక్టు గురించి వివరించి.. నల్లమల అటవీప్రాంతం, అమ్రాబాద్ టైగర్ రిజర్వులో అటవీ భూమి కావాలని అటవీశాఖ అధికారుల్ని కోరారు. జాతీయ రహదారి-756లో హైదరాబాద్-శ్రీశైలం సెక్షన్ మధ్య పెరిగి ట్రాఫిక్.. భవిష్యత్‌లో పెరిగే రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుతం 2 వరుసల ఉన్న ఈ రోడ్డును 4 లేన్లుగా విస్తరించే ప్రణాళిక చేపట్టామని అటవీశాఖ అధికారులకు వివరించారు. ఈ హైవే విస్తరణలో భాగంగా.. వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా.. అవి తిరిగే ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ దాదాపు 30 అడుగుల ఎత్తులో నిర్మిస్తామని చెప్పారు.

## పటాన్చెరు లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు పట్టణ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్చెరు జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి ఆనంద్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే జిఎంఆర్ శుక్రవారం అన్నారు. గత 3సంవత్సరాలుగా పాఠశాలలో వృత్తి నైపుణ్య శిక్షకురాలు, ప్రత్యేక ఉపాధ్యాయురాలు, స్కావెంజర్లకు సంబంధించిన జీతభత్యాలు అందించడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

### – మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ అన్నారు, పట్టణ పరిధిలోని 6 వ వార్డు ఎల్లమ్మ కమాన్ కాలనీలో తలపెట్టిన సిసి రోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ జ్యోతి రవీందర్ తో కలిసి వారు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూప్రాన్ పట్టణ పరిధిలో సిసి రోడ్లు, డ్రైనేజ్, నిర్మాణానికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు, పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చైర్పర్సన్ జ్యోతి కృష్ణ విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ లు జ్యోతి రవీందర్ గుప్తా,జిన్న భగవాన్ రెడ్డి,శ్రీశైలం గౌడ్, నాయకులు కుమ్మరి రఘుపతి,రాజు,నర్సోజి, కృష్ణారెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటి పన్నుకు అలస్యం అయితే వడ్డీ బాదుడు

- బడా కంపెనీ నిర్మాణాలకు అనుమతులతో పనిలేదు
- పెద్దలకు చుట్టం పెదలకుచట్టం..
- నాగారం మున్సిపాలిటీ తీరు






కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో రాంపల్లి నుండీ ఘట్కేసర్ రోడ్డు పక్కన సుమన్ టీవీ చానల్స్ ఆఫీస్ సంబంధించిన నిర్మాణానికి ఏలాంటి అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం జరుగుతోంది అని మున్సిపల్ శాఖకు సమాచారం ఇచ్చినప్పటికీ యదావిధిగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి.నాగారం మున్సిపాలిటీ లో చట్టం అమలు అవుతుందా లేదా అనే అనుమానం ప్రజల్లో మొదలైంది. ఇంటి పన్ను కూ అలస్యం అయితే పెద,మధ్యతరగతి, వారినీ ముక్కూ పిండి మరీ వడ్డీ తో వసూలు చేసే మున్సిపల్ అధికార యంత్రాంగం., మరి పెద్దల పై ఎందుకు అధికారం ఉపయోగించదు.? అనేదే ఆశ్చర్యం.నాగారం మున్సిపాలిటీ లో కొన్నీ బడ కంపెనీ నిర్మాణాలకు అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణాలతో సరిపెట్టి వ్యాపారం కొనసాగిస్తున్న , ప్రశ్నించలేని స్థితి లో మున్సిపల్ యంత్రాంగం ,అధికార యంత్రాంగం ఎందుకు ఉంది. అనుమతులు లేకుండా కట్టినా నిర్మాణాలను కూల్చున్నప్పటికి, మరి ఈ బడా కంపెనీ లా వైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి లో మున్సిపల్ యంత్రాంగం ఎందుకు ఉంది. దిని అంతటికీ కారణం మాముల్లూ ముట్ట చెప్పిందుకా,. కాకా పట్టినందుకా,.. ఇది వరకే ఎన్నోసార్లు నాగారం మున్సిపాలిటీ పై పలు పత్రికల్లోలిపలు విమర్శలు వచ్చినప్పటికీ వివరణా ఇచ్చుకోక పోను..లిమళ్ళీ ఇలాంటి అనధికారిక నిర్మాణాలను ప్రోచ్చహిస్తూన్నా నాగారం మున్సిపాలిటీ తీరు పై పలు అనుమనాలకు తావిస్తుంది. మున్సిపాలిటీ కమిషనర్ మారినా మున్సిపల్ యంత్రాంగం తీరు మరకపోవడం శోచనీయం ఇప్పటికైనా పై అధికారులు కలగచేసుకొని,ప్రజలకు చట్టాలు అందరికీ సమానం అనే భవనానీ కలగచేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల్లో చైతన్యం మొదలై ఇంటి పన్ను చెల్లింపు చేయకుండా ఉంటే అధికార యంత్రాంగం దిగి వస్తుందా..! అన్నా అభిప్రాయాన్ని కలగచేసేలా ఉంది ఈ నాగారం మున్సిపాలిటీ తీరూ... ఏది ఏమైనా చట్టం ఏ ఒక్కరికీ సొంతం కాదు అని., చెప్పాల్సిన బాధ్యత నాగారం మున్సిపాలిటీదే అని అధికారిక యంత్రాంగం గుర్తూ ఉంచుకోవాలి.

## వితంతువులకు గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ వారి నిత్యావసర సరుకుల పంపిణీ



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు హైదరాబాద్ లోని చింతల్, గణేష్ నగర్, పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న భర్త లేని పేదరికంలో నివసిస్తున్న వితంతుకుటుంబాలకు గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ట్రస్ట్ వ్యవస్థాపకులైన చిట్టేలు కోటేశ్వరరావు, చిట్టేలు హరీష్ స్నేహితులైన సౌమ్య ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆపదలో వున్నవారిని ఆదుకోవాలనే ధ్యేయంతో గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ అనే స్వచ్ఛంధ సేవా సంస్థ ని స్థాపించి ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తమ సేవలు అందించడం చాలా సంతోషంగా వుందని పేర్కొన్నారు. వేము ఈ సంస్థ ద్వారా ఎన్నో వందలమందికి సేవ చేయగలుగుతున్నాము అంటే దానికి తన స్నేహితుల ప్రోత్సాహం కూడా ఎంతో వుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్టేలు కోటేశ్వరరావు – మౌనిక, మాస్టర్ సుకుమార్, హరీష్ చిట్టేలు, కంభంపాటి. కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో వైభవంగా ముగిసిన చట్ పూజ వేడుకలు

- అత్వెల్లి గ్రామ పరిధిలో గల చెరువు వద్ద జన్ సేవా సంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చట్ పూజ కార్యక్రమం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్







మేడ్చల్,వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ మండలంలో చట్ పూజ వేడుకలు వైభవంగా ముగిశాయి. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లి గ్రామ పరిధిలో గల చెరువు వద్ద జన్ సేవా సంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చట్ పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై శివాలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. దీపావళి పర్వదినం అనంతరం ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన మహిళా భక్తులు ఉపవాస దీక్ష కొనసాగించి వారి భర్త ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సిరిసంపదలతో బాగుండాలని ఆకాంక్షిస్తూ వారు నివాసముండే సమీపంలోని చెరువులోకి సాయంత్రం సూర్యుడు అస్తమించిన సమయం నుంచి మరుసటి రోజు ఉదయం సూర్యుడు ఉదయించే వరకు చెరువులోనే నిలబడి పూజలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అనంతరం జన్ సేవా సంగ్ నిర్వాకులు చట్ పూజలో పాల్గొనే వారు మూడు రోజులపాటు ఉపవాసం ఉంటారని అందుకు వారికి మరుసటి రోజు సెలవు రోజు ప్రకటించే విధంగా సహకరించాలని ఎంపీని కోరగా ఈ విషయంపై అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జన్ సేవా సంగ్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ పాండే, కపిరాజు సింగ్, సుజిత్ సింగ్, సంతోష్ పాండే, అశోక్ ప్రసాద్, దినేష్ రజాక్, అజయ్, శోభారాణి, బోలా సింగ్, నాగమణిలు పాల్గొన్నారు.

## గుమ్మడిదల లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగ్ రావు హాజరై మాట్లాడారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో పాటు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్,ప్రతాప్ రెడ్డి,వీరా రెడ్డి,తులసీ దాస్,నరేందర్ రెడ్డి,గోవర్ధన్ గౌడ్, గుమ్మడల మండలంలోని వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపల్లి లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ విగ్రహం వద్ద టి టి పి సి సి మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పరిపాలన కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్,మహేష్,రాజు,మల్లేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో మరో కొత్త పథకానికి సర్కార్ యోచన




అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లోని పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.. మరోవైపు సంచలన నిర్ణయాలతో దూసుకుపోతోంది. ఈ క్రమంలోనే.. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు రుణమాఫీ పథకాలను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ లాంటి పథకాలను త్వరలోనే అమలు చేసేందుకు సిద్ధమైంది. అయితే.. ఈ క్రమంలోనే మరో కొత్త పథకాన్ని తీసుకురావాలని భావిస్తోంది. ఈ మేరకు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. మంగళవారం (అక్టోబర్ 08న) రోజున ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. గత పదేళ్లుగా విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. భట్టి విక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే పెడింగ్‌లో ఉన్న ప్రమోషన్లు ఇచ్చామని భట్టి తెలిపారు. విద్యుత్ శాఖలోని ఉద్యోగులపై భారం తగ్గించే దిశగా.. ఖాళీలను భర్తీ చేసేందుకు త్వరలోనే నోటిఫికేషన్లు కూడా ఇవ్వనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ క్రమంలోనే.. మరో కీలక ప్రకటన చేశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఇందన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త పథకం తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన చేస్తుందని భట్టి ప్రకటించారు. విద్యుత్ సంబంధిత సమాచారం.. ఫిర్యాదుల కోసం1912 హెల్ప్ లైన్ నెంబర్‌ను అధికారులు ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

## వరంగల్ రైల్వే స్టేషన్‌లో జాగిలంతో పోలీసుల తనిఖీలు




వరంగల్‌లో ఆసక్తికరమైన ఘటన జరిగింది.. పోలీసులు జాగిలాన్ని తీసుకొచ్చి తనిఖీలు చేస్తుంటే.. ఊహించని పరిణామం ఎదురైంది. పోలీసులు ఏదో అనుకుంటే.. అక్కడ ఇంకేదో అయ్యింది. వరంగల్‌లో పోలీసులు కొత్తగా తీసుకొచ్చిన శునకం (స్నిఫర్ డాగ్)తో రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేపట్టారు. గంజాయి, డ్రగ్స్‌ను పట్టుకునేందుకు వచ్చారు.. ఇంతలో ఆ పోలీస్ జాగిలం రైల్వే స్టేషన్ బయటకు పరుగులు తీసింది. నేరుగా ఓ ఇంటివైపు వెళ్లి మెట్లెక్కింది.. అక్కడ ఏం జరుగుతుందో పోలీసులకు అర్థంకాలేదు.. జాగిలం కొత్తగా రావడంతో గందరగోళానికి గురయ్యిందా అనే అనుమానాలు మొదలయ్యాయి. పోలీసులు మెల్లిగా ఆ జాగిలం వెంట అనుసరించారు.. ఆ ఇంటి మెట్లెక్కి పైకి వెళ్లింది. ఆ ఇంటిపైన పూల కుండీల దగ్గరకు వెళ్లి మొక్కల్ని వాసన చూసింది. అక్కడ సీన్ చూసి పోలీసులు అవాక్కయ్యారు. ఆ ఇంటి యజమాని గుట్టుగా పూలకుండీల్లో పెంచుతున్న గంజాయి మొక్కల్ని చూసి పోలీసులు అవాక్కయ్యారు. పోలీసులు వెంటనే ఆ ఇంటి యజమాని కుమార్‌ను అదుపులోకి తీసుకొని, మొక్కల్ని స్వాధీనం చేసుకున్నారు. అతడ్ని ప్రశ్నిస్తే అన్ని విషయాలు చెప్పాడు.. సులభంగా డబ్బు సంపాదనతో పాటు తన అవసరాల కోసం ఇంటిపై ఇలా పూల కుండీల్లో గంజాయి మొక్కల పెంచుతున్నట్లు తేలింది. పోలీస్ స్టేషన్‌లో తనిఖీల కోసం వస్తే.. ఈ గంజాయి వ్యవహారం బయటపడటంతో పోలీసులు ఆశ్చర్యపోయారు. కుమార్‌ను మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం కింద అరెస్ట్ చేసిన డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. నగరంలో ఎవరైనా వ్యక్తులు మత్తు పదార్థాలను విక్రయిస్తున్నా, వాడుతున్నా, తరలిస్తున్నా తమకు సమాచారం ఇవ్వాలన్నారు. 8712584473 నంబర్‌కుకు సమాచారం ఇవ్వాలని.. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు మత్తు పదార్థాల వాసన చూసి గుర్తించే జాగిలాన్ని ఇటీవల తీసుకొచ్చారు. ఈ శునకం సుమారు 100 మీటర్ల దూరంలో డ్రగ్స్ ఉన్నా గుర్తిస్తుంది.. వరంగల్ రైల్వేస్టేషన్‌లో శివనగర్ వైపు ఉన్న ప్లాట్‌ఫారాలపై తనిఖీలు చేస్తున్న క్రమంలోనే ఈ గంజాయి గుట్టును బయటపెట్టింది.

# దేశ ప్రజలపై మోడీ సర్కార్‌కు ఆసక్తి లేదు

న్యూఢిల్లీ : దేశంలోని సొంత ప్రజలపై మోడీ సర్కార్‌కు ఆసక్తి లేదని, ఎంతసేపూ కార్పొరేట్లు, బహుళజాతి సంస్థల సేవలోనే ఉన్నారని ప్రముఖ ఆర్థిక వేత్త, ప్రొఫెసర్ ఉత్స పట్నాయక్ అన్నారు. బుధవారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వి.సుందరయ్య రెండో స్మారకోపన్యాసం జరిగింది. ప్రొఫెసర్ ఉత్సా పట్నాయక్ స్మారకోపన్యాసం చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాల వెనుక అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల ప్రయోజనాలే ఉన్నాయని పేర్కొన్నారు. తమ పౌరులకు ఆహార భద్రత కల్పించే హక్కును భారతదేశం వంటి దేశాలకు అభివృద్ధి చెందిన దేశాలు నిరాకరించడానికి ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యవసాయాన్ని వైవిధ్యపరిచే అవకాశం లేని,



భారతదేశంలో, ఇతర ప్రాంతాలలో తమకు అవసరమైన పంటలను ఉత్పత్తి చేసి లాభాలు పొందాలని ప్రయత్నిస్తున్నాయని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తన సొంత ప్రజలను రక్షించడానికి ఆసక్తి చూపలేదని, అభివృద్ధి చెందిన దేశాలు, కార్పొరేట్ల ఒత్తిడికి లొంగిపోయిందని అన్నారు. రైతుల తీవ్ర ప్రతిఘటన ఫలితంగా మోడీ ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాల్సి వచ్చిందని, కానీ అభివృద్ధి చెందిన దేశాలు, బహుళజాతి సంస్థలకు మింగుడు పడటం లేదని పేర్కొన్నారు. వారు భారతదేశ వ్యవసాయం, వ్యవసాయ మార్కెట్లను వివిధ మార్గాల్లో స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారని వివరించారు. ఇందుకోసం ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)ను ప్రయోగిస్తున్నారని, నయా ఉదారవాద ఆర్థిక విధానాలు భారతదేశ ప్రజల పోషకాహార స్థితిని ప్రతికూలంగా ప్రభావితం చేశాయని అన్నారు.

# హాటెస్ట్ ఇయర్ 2024!

2024ను ప్రపంచ అత్యంత వేడి సంవత్సరం(హాటెస్ట్ ఇయర్) అవుతుందని యూరోపియన్ యూనియన్ యొక్క కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ (సి3ఎస్) గురువారం తెలిపింది. జనవరి నుండి అక్టోబర్ వరకు సగటు ప్రపంచ ఉష్ణోగ్రత రికార్డు స్థాయిలో ఉండటంతో ఈ విధంగా పేర్కొంది. ఈ రికార్డుకు కారణం వాతావరణ మార్పులేనని సి3ఎస్ డైరెక్టర్ కార్లో బ్యూంటెంపో రాయిటర్స్‌తో అన్నారు. అజర్‌బైజాన్‌లో వచ్చే వారం యుఎన్ కాప్-29 వాతావరణ శిఖరాగ్ర సమావేశానికి ముందు ఈ డేటా విడుదల చేయబడింది. వాతావరణ మార్పులను పరిష్కరించడానికి దేశాలు నిధులలో భారీ పెరుగుదలను అంగీకరించడానికి ప్రయత్నిస్తాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో చర్చలపై అంచనాలు తారుమారయ్యాయి. వాతావరణం సాధారణంగా వేడెక్కుతోంది. అన్ని ఖండాలలో, అన్ని సముద్ర బేసిన్‌లలో వేడెక్కుతోందన్నారు. గ్లోబల్ వార్మింగ్‌కు ప్రధాన కారణం బొగ్గు, చమురు మరియు వాయువు నుండి వెలువడే కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు.



# ముల్లా ఉమర్ కుమారుడితో భారత విదేశాంగ శాఖ ఉన్నతాధికారి భేటీ

అఫ్ఘనిస్తాన్‌ను పాలిస్తున్న తాలిబన్లతో భారత్ సంబంధాల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అఫ్ఘనిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ముల్లా మహ్మద్ యాకుబ్‌తో భారత విదేశాంగ శాఖ జాయింట్ సెక్రెటరీ (పాకిస్తాన్- అఫ్ఘనిస్తాన్- ఇరాన్ డివిజన్) జేపీ సింగ్ తొలిసారిగా బుధవారం భేటీ అయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ఈసందర్భంగా చర్చించారు. తాలిబన్ సుప్రీం నేత ముల్లా ఉమర్ కుమారుడే ముల్లా మహ్మద్ యాకుబ్. అఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ, అఫ్ఘనిస్తాన్ మాజీ అధ్యక్షుడు హమీద్ కర్జాయ్‌లతోనూ జేపీ సింగ్ వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సమావేశాలపై భారత విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అఫ్ఘనిస్తాన్ రక్షణ శాఖ మాత్రం ఈ సమావేశాల వివరాలను ట్విట్టర్ వేదికగా వెల్లడించింది. మానవతా సాయం, వివిధ రంగాల్లో ఇరుదేశాల పరస్పర సహకారం వంటి అంశాలపై ఈ భేటీలో చర్చ జరిగిందని తెలిపింది. కాగా, అఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ ప్రభుత్వాన్ని ఇంకా భారత్ అధికారికంగా గుర్తించలేదు.

# ప్రత్యేక హెూదా పునరుద్ధరించండి



శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హెూదాను పునరుద్ధరించాలని కోరుతూ జమ్మూకాశ్మీర్ శాసనసభ బుధవారం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. బిజెపి శాసన సభ్యులు దీనిని వ్యతిరేకించారు. అసెంబ్లీలో రచ్చకు యత్నించారు. రాష్ట్ర హెూదా పునరుద్ధరణ కోరుతూ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులు, ఉప ముఖ్యమంత్రి సురీందర్ కుమార్ చౌదరి శాసనసభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఆర్టికల్ 370 హామీ ఇచ్చిన ప్రత్యేక హెూదా పునురుద్ధరించాలని ఈ సభ కోరుతోంది అన్నారు. జమ్మూకాశ్మీర్ ప్రజల గుర్తింపు, సంస్కృతి,

హక్కులను పరిరక్షణకు ఇది అవసరం, దీనిని కేంద్రం గతంలో ఏకపక్షంగా తొలగించడంపై ఈ సభ ఆందోళన వ్యక్తం చేస్తోంది' అని ఆ తీర్మానంలో తెలియ జేశారు. ప్రత్యేక హెూదా, రాజ్యాంగ గ్యారంటీల పునరు ద్ధరణ కోసం జమ్మూకాశ్మీర్ ప్రజా ప్రతినిధులతో సంప్ర దింపులు ప్రారంభించాలని, రాజ్యాంగ వ్యవస్థలపై దృష్టి సారించాలని ఆ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర హెూదా పునరుద్ధరణకు చేపట్టే ఏ ప్రక్రియ అయినా దేశ ఐక్యతను, జమ్మూకాశ్మీర్ ప్రజల చట్టబద్ధమైన ఆకాంక్షలను పరిరక్షించాలని తెలిపారు. ఈ తీర్మానాన్ని ఎన్‌సి నాయకులు, ఆరోగ్య మంత్రి సకీనా టూ బలపర్చారు. స్పీకర్ అబ్దుల్ రహీమ్ రాథర్ ఈ తీర్మానాన్ని ఓటింగ్ కోసం ఉంచారు. మెజార్టీ సభ్యులు దీన్ని ఆమోదించారు. ఎన్‌సితోపాటు, పిడిపి, ఎఐపి, జమ్ముకాశ్మీర్ పీపుల్స్ కాన్ఫరెన్స్ చీఫ్ సజాద్ లోన్, స్వతంత్ర సభ్యులు షబీర్ కుల్లారు తీర్మానికి మద్దతు పలికారు. అయితే ఈ తీర్మానంపై బిజెపి ఎమ్మె ల్యేలు రెచ్చిపోయారు. సభ ఆమోదించినా తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో సభను స్పీకర్ 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైన తరువాత కూడా బిజెపి సభ్యులు గలభా సృష్టించడంతో సభను రేపటికి వాయిదా వేశారు. జమ్మూకాశ్మీర్ శాసనసభకు పదేళ్ల విరామం తర్వాత ఇటీవలే ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలు తర్వాత అసెంబ్లీ సమావేశం కావడం ఇదే మొదటిసారి.

# టెక్సాస్ 19వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్‌లో జోడీ అరింగ్టన్ విజయం..



రిపబ్లికన్ పార్టీ సభ్యుడు, టెక్సాస్ 19వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నాయకుడు జోడీ అరింగ్టన్ గురించి దేశం మొత్తం పరిచయం అవసరం లేదు. తను నాయకత్వం వహించిన ప్రాంతం నుంచి ఎన్నికవుతూనే ఉన్నారు. దాదాపు చాలా సంవత్సరాలు ఈ ప్రాంతానికి నాయకత్వం వహించారు. జార్జి డబ్ల్యూ బుష్ గవన్నటోరియల్, ప్రెసిడెన్షియల్ అడ్మని స్ట్రేషన్ లో సభ్యుడిగా కూడా కొనసాగారు. జీన్-బెట్టీ అరింగ్టన్ కుమారుడు అరింగ్టన్. ప్లెయిన్ వ్యూలో పెరిగాడు. 2000 లో బుష్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ప్రెసిడెంట్ కు స్పెషల్ అసిస్టెంట్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ ప్రెసిడెన్షియల్ పర్సనల్ గా చేశారు. 2014లో టెక్సాస్ స్టేట్ సెనేట్ డిస్ట్రిక్ట్ 28 కు ప్రత్యేక ఎన్నికల్లో ఓటమి పాలయ్యాడు. ఆ తర్వాత గెలుస్తూ వచ్చారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో లిబర్టేరియన్ అభ్యర్థి బెర్నార్డ్ జాన్సన్, ఇండిపెండెంట్ అభ్యర్థి నాథన్ లూయిస్ పై జోడీ అరింగ్టన్ విజయం సాధించారు. టెక్సాస్ లోని 19వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ఐదోసారి ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ 'మీకు సేవ చేయడం, వెస్ట్ టెక్సాస్ విలువల కోసం పోరాడడం జీవితకాల గౌరవం' అని చైర్మన్ అరింగ్టన్ అన్నారు. 'సంవత్సరాలుగా మీరు ఇస్తున్న మద్దతుకు ధన్యవాదాలు - మేము ప్రతిరోజూ మీ ఆశీస్సులను కోరుకుంటాం. 'నేను అడిగిన దానికన్నా, ఊహి0చగలిగిన దానికన్నా దేవుడు నాకు ఎక్కువగా, సరిపోయేంతగా ఇచ్చాడు' అన్నారు. 'నేను ఇక్కడే ఉండాలని ఆయన కోరుకుంటున్నారని నూటికి నూరు శాతం నమ్మకంతో చెప్పగలను. ఆయన అనుగ్రహం అడుగడుగునా నాపై ఉంటుంది. ఎన్ని లోటు పాట్లు ఉన్నా భగవంతుడు మనకు విజయాలను అందిస్తూనే ఉన్నాడు. సరిహద్దును సురక్షితంగా ఉంచడానికి, వాషింగ్టన్ నిర్లక్ష్యపు ఖర్చులను నియంత్రించడానికి, అధికారాన్ని తిరిగి 'వీ ద పీపుల్'కు తిరిగి ఇవ్వడానికి మా పోరాటాన్ని కొనసాగించడానికి నేను ఎదురుచూస్తున్నాను అన్నారు.



# ఎల్ఎంవి లైసెన్స్ ఉన్నవారు లైట్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ నడపొచ్చు

న్యూఢిల్లీ : లైట్ మోటర్ వెహికల్స్ (ఎల్ఎంవి) డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు లైట్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ (7,500 కిలోల కంటే తక్కువున్న) వాహనాలు నడపొచ్చని సుప్రీంకోర్టు మరోసారి తేల్చి చెప్పింది. ఎల్ఎంవి లైసెన్స్ హౌల్డర్లు లైట్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ నడిపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగినట్లు ఎలాంటి డేటా లేదని పేర్కొంది. అందువల్ల గతంలో ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు సుప్రీంకోర్టు ఆదేశాల్లో పేర్కొంది. 2017 లో ముకుంద్ దేవాంగన్ వర్సెస్ ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసులో ఎల్ఎంవి లైసెన్స్ హౌల్డర్లు లైట్ టాన్స్ పోర్ట్ వెహికల్ నడిపేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఈ తీర్పున పున: సమీక్షించాలని పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ హృషికేశ్ రారు, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ మనోశ్ మిశ్రాలతో కూడిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. ధర్మాసనం తరపున జస్టిస్ హృషికేశ్ రారు 126 పేజీల తీర్పును వెలువరించారు. ప్రధానంగా మోటర్ వెహికల్ (ఎంవి) యాక్ట్ లోని పలు అంశాలను ప్రస్తావిస్తు నాలుగు ప్రధాన అంశాలను పొందుపరిచారు.

# కోర్టుల్లో మీ శక్తిని వృథా చేసుకోవద్దు

న్యూఢిల్లీ : ఎన్నికల గుర్తు 'గడియారం' కోసం న్యాయ పోరాటానికి దిగిన ఎన్సీపీ వైరి వర్గాలకు సుప్రీంకోర్టు హితోపదేశం చేసింది. కోర్టుల్లో శక్తిని వృథా చేసుకోవద్దని, ఓటర్ల మనసు గెలవడంపై దృష్టి సారించాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం సూచించింది. గడియారం గుర్తును, ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ పేరును అజిత్ పవార్ వర్గం దుర్వినియోగం చేస్తోందని, దానిని నివారించాలని కోరుతూ శరద్ పవార్ వర్గం దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ధర్మాసనం అజిత్ పవార్ వర్గానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. గడియారం గుర్తు వివాదం కోర్టులో పెండింగ్‌లో ఉందన్న విషయాన్ని మరాఠీ పత్రికలతో సహా వివిధ వార్తా పత్రికల్లోనూ డిస్‌క్లైమర్‌గా ప్రచురించాలని తెలిపింది. కోర్టు ఉత్తర్వు వెలువడిన 36 గంటల్లోగా దీనిని అమలు చేయాలని స్పష్టం చేసింది. అంతకుముందు శరద్ పవార్ వర్గం తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి....గడియారం గుర్తు వివాదం కోర్టులో పెండింగ్ ఉందన్న విషయాన్ని అజిత్ పవార్ వర్గం వారి కరపత్రాలు, పోస్టర్లు, ప్రకటనల్లో ప్రచురించడంలేదని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఈ విషయమై మార్చి 19న ఇచ్చిన ఆదేశాలను అజిత్ పవార్ వర్గం ఉల్లంఘించిందని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. గడియారం గుర్తును ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో అజిత్ పవార్ వర్గం వినియోగించకుండా నిరోధించాలన్న విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది.

ఎన్నికల ప్రక్రియ మధ్యలో న్యాయస్థానం జోక్యం చేసుకోవడం తగదని పేర్కొంది. గడియారం గుర్తు డిస్‌క్లైమర్ ప్రచురణ విషయమై ధర్మాసనం ఆదేశాల అమలుపై అజిత్ పవార్ వర్గం హామీ ఇవ్వాలని కోరింది.




# ఇజ్రాయిల్ చట్టాలపై ఫ్రాన్స్ విచారం

పాలస్తీనా శరణార్థుల కోసం యునైటెడ్ నేషన్స్ రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ(యు.ఎన్.ఆర్.డబ్ల్యూ.ఏ)ని నిషేధించడానికి ఇజ్రాయిల్ చేసిన రెండు చట్టాలపై ఫ్రాన్స్ విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు యుఎన్ లో ఫ్రాన్స్ శాశ్వత ప్రతినిధి అయిన నికోలస్ డి రివియర్ ప్రకటన చేశారు. ఇజ్రాయిల్ చట్టాల అమలు గాజాలోని మానవతా పరిస్థితిపై తీవ్ర పరిణామాలను కలిగిస్తుందన్నారు. తన అంతర్జాతీయ బాధ్యతలను పాటించాలని ఇజ్రాయిల్‌కు ఫ్రాన్స్ పిలుపునిచ్చిందన్నారు. యు.ఎన్.ఆర్.డబ్ల్యూ.ఏకి ఇజ్రాయిల్ మద్దతును పునరుద్ఘాటిస్తుందని ఫ్రాన్స్ కోరింది. గాజా, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని పాలస్తీనియన్లకు కీలకమైన మానవతా సేవలను అందించే సంస్థను నిషేధించడానికి ఇజ్రాయిల్ చట్టసభ సభ్యులు ఓటు వేసిన తర్వాత యు.ఎన్.ఆర్.డబ్ల్యూ.ఏతో సంబంధాలను తెంచుకోవాలనే నిర్ణయాన్ని ఇజ్రాయెల్ నవంబర్ 4న యుఎన్ కు అధికారికంగా తెలియజేసింది.

# ఐక్యరాజ్య సమితిలో పాకిస్తాన్ తీరుపై భారత్ విమర్శలు

న్యూయార్క్ : అసత్యాలు, తప్పుడు ప్రచారానికి పాల్పడేందుకు పాక్ ప్రతినిధి బృందం మరోసారి ఐక్యరాజ్య సమితి ఉన్నత వేదికను ఉపయోగించుకుందని భారత్ తీవ్రంగా విమర్శించింది. జమ్మూ కాశ్మీర్ అంశాన్ని పాకిస్తాన్ మరోసారి ఈ వేదికపై లేవనెత్తడంపై భారత్ తీవ్రంగా ప్రతిస్పందించింది. పార్లమెంట్ సభ్యుడు రాజీవ్ శుక్లా మాట్లాడుతూ, పాక్ ప్రతినిధి బృందానికి ఇదొక అలవాటుగా మారిపోయిందని, భారత్ గురించి తప్పుడు, అసత్య సమాచారం వ్యాప్తి చేస్తోందని విమర్శించారు.

ఇటువంటి అసత్యపు ప్రామాణికాలతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయాలని చూస్తోందని విమర్శించారు. ఐక్యరాజ్య సమితిలోని గ్లోబల్ కమ్యూనికేషన్స్ విభాగం చేపట్టే కార్యకలాపాలు, చొరవలకు భారత్ మద్దతు వుంటుందని శుక్లా పునరుద్ఘాటించారు.

# 'పిఎం విద్యా లక్ష్మి'కు ఆమోదం



న్యూఢిల్లీ : ఉన్నత విద్యా సంస్థల్లో చేరే ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసేందుకు 'పీఎం విద్యాలక్ష్మి' పథకానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశం వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులకు వెల్లడించారు. పిఎం విద్యాలక్ష్మి పథకం కింద ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందిన వారు ఆయా సంస్థల్లో చదువుకునేందుకు 'విద్యా లక్ష్మి పథకం' ద్వారా రుణాలు పొందవచ్చన్నారు. ఈ రుణాలకు కొలేటరల్, గ్యారంటర్ అవసరం లేదని అన్నారు. దేశవ్యాప్తంగా 860 ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ హామీతో రూ.7.50 లక్షల వరకూ రుణం పొందవచ్చు. రుణంలో 75 శాతం బ్యాంకులకు కేంద్రం గ్యారెంటీ ఇస్తుంది. ఈ పథకం కింద ఏటా గరిష్టంగా 22 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారని తెలిపారు. వార్షిక కుటుంబ ఆదాయం రూ.8 లక్షల వరకూ ఉన్నవారికి ఈ పథకం వర్తింపజేయనున్నారు. పిఎం విద్యా లక్ష్మి పోర్టల్ ద్వారా విద్యార్థులు నేరుగా రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

ఆస్ట్రేలియా: 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాపై నిషేధం కోసం ప్రభుత్వం చట్టం చేస్తుందని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ గురువారం వెల్లడించారు. ఈ విధానం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని ప్రభుత్వం చెబుతోంది. సోషల్ మీడియా తమ పిల్లలకు హాని చేస్తోందన్నారు. ఆన్?లైన్ నుంచి పిల్లలను రక్షించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అల్బనీస్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ ఏడాది పార్లమెంట్‌లో చట్టం ప్రవేశపెట్టబడుతుందని, చట్టసభ సభ్యులు ఆమోదించిన 12 నెలల తర్వాత చట్టాలు అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు. చట్టం అమలును ఆస్ట్రేలియాకు చెందిన ఈ-సేఫ్టీ కమిషనర్ పర్యవేక్షిస్తారని ప్రధాని అల్బనీస్ పేర్కొన్నారు. తల్లిదండ్రుల సమ్మతి ఉన్నా వినియోగదారులకు(పిల్లలకు) ఎలాంటి మినహాయింపులు ఉండవన్నారు. 16 ఏళ్లలోపు పిల్లలు తమ సైట్లను యాక్సెస్ చేయకుండా నిరోధించడానికి సోషల్?మీడియా తగిన చర్యలు




తీసుకోవాల్సి ఉందన్నారు. యువ యూజర్లకు ఎలాంటి జరిమానాలు ఉండవని, అయితే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ మాత్రం నిబంధనలు పాటించకపోతే.. తర్వాత జరిగే తీవ్ర పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?

ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణనలు.



# పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?



పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుత ంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్పరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.

# గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే



ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పని చేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.

# ఈ నీరు అమృతంతో సమానం!



ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంతో వయసుతో సంబంధం లేకుండా వచ్చే స్థూలకాయం ఒకటి.ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి మంచి ఆహారం, వ్యాయామమే మార్గం. అంతేకాకుండా కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల బరువు తగ్గొచ్చని మన పెద్దలు చెబుతున్నారు. బరువు తగ్గడానికి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే.. నిమ్మ, తేనె: ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయ, ఒక చెంచా తేనె, చిటికెడు ఎండుమిర్చి వేసి తినాలి. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే మూలకం ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కొవ్వు కణాలు పేరుకుపోవడానికి అనుమతించదు. నిమ్మకాయలో ఉండే ఆస్కార్బిక్ యాసిడ్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరం నుండి విషపూరిత మూలకాలను తొలగించడంలో సహాయపడుతుంది. సోంపు నీరు: 6-8 సోంపు గింజలను ఒక కప్పు నీటిలో ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని వడపోసి ఉదయం ఖాళీ కడుపుతో వేడి వేడిగా తాగాలి. ఇది అధిక ఆకలి సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఇది శరీరంలోని మురికిని శుభ్రపరుస్తుంది. మూత్రవిసర్జన, చెమట అధికంగా వచ్చేలా ప్రేరేపిస్తుంది. జీలకర్ర నీరు: జీలకర్ర నీటిని తాగడం వల్ల స్థూలకాయం త్వరగా తగ్గుతుంది. ఇందులో క్యుమినాల్డిహైడ్, థైమోక్వినోన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్ , కీళ్ల నొప్పులు వంటి పరిస్థితులు ఉంటే, చికాకు, వాపును తగ్గించడంలో జీలకర్ర నీరు ప్రభావవంతంగా ఉంటుంది. మెంతి గింజల నీరు: మెంతి నీరు తాగడం వల్ల స్థూలకాయం తగ్గడమే కాకుండా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో మెంతులు సహకరిస్తాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ముందుగా 1 టీస్పూన్ మెంతి గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. దీని తరువాత, ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ నీటిని వడపోసి ఖాళీ కడుపుతో తాగాలి.



# అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి.అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.

# తొక్కే కదా అని తీసి పారేయకండి..!

నారింజ పండు తొక్కలతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. నారింజ పండు తొక్కలు యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ సెప్టిక్ వంటి గుణాలు కలిగి ఉంటాయి.నారింజ పండు తొక్కలతో ఒత్తిడి, మలబద్ధకం తగ్గుతుంది. క్యాన్సర్, గుండె జబ్బుల దోహదపడుతుంది. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.నారింజ పండు తొక్కను గాయాలు, ఇన్‌ఫెక్షన్‌కు గురైన శరీర భాగాలపై రాయటం వల్ల ఆయా సమస్యలు త్వరగా తగ్గుతాయి. నారింజ పండు తొక్కలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్లే గాయాలు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా మానిపోతాయి. క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడే గుణాలు నారింజ పండు తొక్కల్లో ఉంటాయి. శరీరంలో ఉండే క్యాన్సర్ కణాలను నాశనం చేసే శక్తి ఆ తొక్కలోని పాలీమిథాక్సీఫ్లేవోన్స్ అనబడే ఫ్లేవనాయిడ్లలో ఉంటాయి. అందువల్ల నారింజ పండు తొక్కను ఏదో ఒక రూపంలో తీసుకుంటే క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుంది. నారింజ పండు తొక్కలో 61 నుంచి 69 శాతం వరకు ఫైబర్ ఉంటుంది. అందులో 19 నుంచి 22 శాతం వరకు సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది మన శరీరానికి ఎంతో అవసరం. జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఈ ఫైబర్ ఎంతగానో మేలు చేస్తుంది. నారింజ పండు తొక్కలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల గుండె జబ్బులు, అల్జీమర్స్, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే, ఈ నారింజ తొక్కతో చర్మ సమస్యలను కూడా నయం చేసుకోవచ్చు. మొటిమల సమస్య ఉన్నవారు వాటిపై నారింజ పండు తొక్కలను నిత్యం మర్దనా చేస్తుంటే ఆ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. నిద్రనిద్రలేమితో బాధపడేవారు నారింజ తొక్క వల్ల ఆ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు. నారింజ తొక్క నీటిలో వేసి ఆ నీటిని మరగబెట్టి తాగాలి. ఇలా క్రమం తప్పకుండా తాగడం వల్ల రాత్రివేళల్లో సుఖమైన నిద్ర లభిస్తుంది. నారింజ తొక్కను చక్కెర, నిమ్మకాయతో కలిపి తింటే ఆరోగ్యానికి మంచిది.

# పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?

వామును మెత్తటి పొడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పొడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు...నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పొడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పొడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

